ఘనంగా శిక్షా సప్తాహ్

పెద్దేముల్ : మారేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శిక్ష సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా కృత్యాలు చేస్తున్న విద్యార్థులు

- విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ సంకల్పయాత్ర కృత్యాలు
- పోషణ దినోత్సవం, అమ్మకు అంకితం కార్యక్రమాలు

పెద్దేముల్, జూలై 27 : పర్యావరణ పరిరక్షణ గురించి, పౌష్టికాహారపు అలవాట్ల గురించి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని మారేపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ఎస్‌వో రాజేశ్వరి అన్నారు. శనివారం మండల పరిధిలోని మారేపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శిక్ష సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ సంకల్ప యాత్రా కృత్యాలు, పాఠశాలలో పోషణ దినోత్సవ నిర్వహణను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులను ప్రతి కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ వివిధ రకాల కృత్యాలను చేయించారు. ఈ సందర్భంగా ఎస్‌వో మాట్లాడుతూ.. శిక్షా సప్తాహ్‌లో భాగంగా ప్రతిరోజూ ఏదో ఒక కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేస్తున్నామని.. అందులో భాగంగా శనివారం పర్యావరణ పరిరక్షణ సంకల్పయాత్ర కృత్యాలు చేయించామన్నారు. విద్యార్థులకు పాఠశాలలో పోషణ దినోత్సవాన్ని నిర్వహించి ఆరోగ్యకరమైన, పౌష్టికరమైన ఆహారం గురించి విద్యార్థులతో కృత్యాలు చేయిస్తూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామన్నారు. అనంతరం పాఠశాలలో ఎకో క్లబ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థులు, వారి తల్లులు, మాతృభూమి మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి అమ్మ పేరుతో అమ్మతో కలిసి మొక్కలు నాటి అమ్మకు అంకితం కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులతో మొక్కలు నాటించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు పర్వీన్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట : మొక్క నాటుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

బొంరాస్‌పేట : పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని బొంరాస్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బాకారం మల్లయ్య, వెంకటయ్య పేర్కొన్నారు. శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా శనివారం పాఠశాలలో విద్యార్థులతో ఎకో క్లబ్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. పర్యావరణాన్ని కాపాడుకునే విధానం, ఆరోగ్యకరమైన జీవన విధానం, విటమిన్లతో కూడిన సమతుల ఆహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరికాంత్, రమేశ్, పీడీ గోపాల్, రాహుల్ పాల్గొన్నారు.

మండలాభివృద్ధికై అనునిత్యం ముందుంటా..

ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటును పర్యవేక్షిస్తున్న జిల్లా కోఆప్షన్ మాజీ అధ్యక్షుడు అక్బర్ బాబా

యాలాల, జూలై 27 : యాలాల మండల అభివృద్ధిలో ప్రజలతో మమేకమై ముందుకు సాగుతానని జిల్లా కోఆప్షన్ మాజీ అధ్యక్షుడు అక్బర్ బాబా అన్నారు. శనివారం యాలాలలో రూ.12 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న 12 పోల్స్, వైర్, 2 ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొని పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులను అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పేరి రాజేందర్‌రెడ్డి ఈ నిధులను సాధించడంలో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో తాండూరు ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగయ్య పాల్గొన్నారు.

ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష క్యాంపులో మహిళలు

కొడంగల్, జూలై 27 : మండలంలోని రుద్రారం గ్రామ శ్రీసత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో గ్రామంలో శనివారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ చికిత్సలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ శ్రీనివాసులు, నీలోఫర్ ఆసుపత్రి డాక్టర్ శైలజ ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ క్యాంపులో పాల్గొని చికిత్స చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్యాన్సర్ వ్యాధి నివారణకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ముందస్తుగా వ్యాధిని గుర్తిస్తే త్వరితగతిన వ్యాధి నుంచి విముక్తి పొందవచ్చని తెలిపారు. సుమారు వందమందికి క్యాన్సర్ పరీక్షలను నిర్వహించి క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ అయినవారికి హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స చేయించనున్నట్లు తెలిపారు. శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉచిత క్యాంపులు నిర్వహించి బాబా ఆశీర్వాదంతో సేవలను అందిస్తున్నట్లు సాయి భక్తులు తెలిపారు. కార్యక్రమంలో క్యాంపు కోఆర్డినేటర్ ప్రసాద్, శ్రీసత్యసాయి సేవా సంస్థల స్టేట్ మెడికల్ కోఆర్డినేటర్ భాస్కర్‌రావు, జిల్లా అధ్యక్షులు జగదీశ్, వర్ధన్, కన్వీనర్ వీరేశం, పారా మెడికల్ సిబ్బంది, గ్రామ మాజీ సర్పంచ్ దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటయ్యగౌడ్, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెదడు వ్యాపు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి

కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య సిబ్బందితో జేఈ టీకాను వేయిస్తున్న పాఠశాల హెచ్ఎం గోర్బ్రానాయక్

పెద్దేముల్, జూలై 27 : విద్యార్థులకు మెదడు వాపు వ్యాధి సోకకుండా జేఈ టీకాను తప్పకుండా వేయించాలని కొండాపూర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం గోర్బ్రానాయక్ తెలిపారు.శనివారం మండల పరిధిలోని కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జేఈ టీకాలను వైద్య సిబ్బందితో వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యూలెక్స్ దోమ కాటుతో పంది, హేరాన్ పక్షుల ద్వారా వ్యాప్తి చెందే మెదడు వాపు వ్యాధిని నివారించడానికి 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి విద్యార్థికి, చిన్నారికి తప్పనిసరిగా జేఈ టీకాను వేయించాలని, మెదడు వాపు వ్యాధి నిర్మూలనకు సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు సంతోష్ కుమార్, ఏఎన్ఎం కవిత, ఎంఎల్‌హెచ్‌పీ సమీనా, పాల్గొన్నారు.

తాండూరు మండలం దస్తగిరిపేట ప్రాథమిక పాఠశాలలో 14 సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్‌ను సన్మానించిన మాజీ సర్పంచ్‌లు రాములు, శేఖర్, మాజీ ఎంపీటీసీ శాంతు తదితరులు - తాండూరు రూరల్, జూలై 27

15 లీటర్ల నాటుసారా పట్టివేత

- నిందితుడిపై కేసు నమోదు
- వివరాలు వెల్లడించిన పెద్దేముల్ ఎస్ఐ గిరి

స్థానిక, జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డ తట్టేపల్లి గ్రామానికి చెందిన జాదవ్ చందర్, 15 లీటర్ల నాటుసారా, నవసాగరం, 150 లీటర్ల బెల్లం పానకం

పెద్దేముల్, జూలై 27 : వ్యవసాయ పొలంలో గుట్టుచప్పుడు కాకుండా నాటుసారాను తయారు చేస్తున్న ఓ వ్యక్తిని పక్కా సమాచారంతో పట్టుకొని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పెద్దేముల్ ఎస్ఐ గిరి అన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం.. మండల పరిధిలోని తట్టేపల్లి గ్రామానికి చెందిన జాదవ్ చందర్ అనే వ్యక్తి తన పొలంలో రహస్యంగా నాటు సారాను తయారు చేస్తున్నాడన్న పక్కా సమాచారంతో శనివారం జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పెద్దేముల్ పోలీసు సిబ్బందితో మెరుపు దాడులు నిర్వహించారన్నారు. ఈ దాడుల్లో జాదవ్ చందర్ తన పొలం వద్ద తయారు చేసిన 15 లీటర్ల నాటు సారా, నవసాగరాన్ని స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా తయారు చేయడానికి 2 బ్యాలర్లలో నిల్వ ఉంచిన సుమారు 150 లీటర్ల బెల్లం పానకాన్ని పారబోసినట్లు తెలిపారు.నాటుసారా తయారీకి ఉపయోగించే సామగ్రి, పాత్రలను ధ్వంసం చేయించినట్లు చెప్పారు. చందర్‌పై పెద్దేముల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. దాడుల్లో పెద్దేముల్ పోలీసులు సంతోష్, మారుతి ఉన్నారు.

బొంరాస్‌పేట మండలంలోని లింగన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి శనివారం ఉద్యోగ విరమణ చేసిన వడ్ల గోపాల్‌ను ఎంఈవో, ఉపాధ్యాయులు సన్మానించారు. - బొంరాస్‌పేట, జూలై 27

మానవ మనుగడకు మొక్కలు జీవనాధారం

చెల్లాపూర్‌లో వనమహోత్సవంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయుడు ఆనంద్‌కుమార్

కులకచర్ల, జూలై 27 : మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుప్పలి ఆనంద్‌కుమార్ అన్నారు. శనివారం కులకచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ మనుగడకు మొక్కలు జీవనాధారమని.. మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు మానవాళికి ప్రాణవాయువును అందిస్తాయని తెలిపారు. మొక్కల సంరక్షించడం, వాటిని పెద్దయ్యేవరకు చూసుకోవడం ముఖ్యమన్నారు. ఇంటింటికీ మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భారతమ్మ, మాజీ సర్పంచ్ ఆంజనేయులు ఉపసర్పంచ్ వెంకటయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామస్తులు గోపాల్, దస్తయ్య, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిషేధించాలి

ధారూరు సీఐ రామకృష్ణ

ధారూరు, జూలై 27 : బాల్య వివాహాలను నిషేధించాలని, బాల కార్మికులు లేకుండా చూడాలని ధారూరు సీఐ రామకృష్ణ అన్నారు. శనివారం ధారూరులో సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా, బాలల లైంగికి దాడులకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చీఫ్ అడ్వకేట్ వెంకటేశం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సభ్యుడు అలీముద్దీన్, చైల్డ్ లైన్ సభ్యులు మౌనిక, ధారూరు మాజీ సర్పంచ్ చంద్రమౌళి, నాయకులు శంకర్‌నాయక్, అంజయ్య, వీరేందర్‌రెడ్డి ఉన్నారు.

నేడు కెరెళ్లిలో కంటి వైద్య శిబిరం

ధారూరు, జూలై 27 : శ్రీసత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం కెరెళ్లి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు సత్యసాయి సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కెరెళ్లి గ్రామంలోని సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం కెరెళ్లిలో సాధూరాం కంటి వైద్యశాల హైదరాబాద్ వారిచే ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శిబిరానికి వచ్చేవారు తమ తమ ఆధార్ కార్డులను తీసుకురావాలన్నారు.

అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో నివాళి

కార్గిల్ జవాన్‌లకు ఘన నివాళి

పరిగి, జూలై 27 : కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకొని పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద శనివారం అమరులైన వీర జవాన్‌లకు వికారాబాద్ మాజీ సర్వీస్ మెన్, పారా మిలిటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1999లో పాకిస్తాన్, ఇండియాకు జరిగిన కార్గిల్ యుద్ధంలో వీర సైనికులు ప్రాణాలు అర్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎక్స్ సర్వీస్ మెన్, పారా మిలిటరీ అసోసియేషన్ అధ్యక్షులు లింగమయ్య, రఘునాథ్‌రెడ్డి, ప్రభుదాస్, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మంతు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గుప్తా, శ్రీనివాస్, పీఆర్‌టీయూ టీజీ జిల్లా ప్రధాన కార్యదర్శి అమన్నాథ్, ఏఎస్ఐ కృష్ణ, ఉపాధ్యాయులు, పోలీసులు, పట్టణ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామానికి చెందిన ఎడ్ల అంజిలమ్మ అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మృతిచెందగా.. ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ మృతురాలి ఇంటికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి అంజిలమ్మ అంత్యక్రియలకు రూ.5వేలు అందజేశారు. - దోమ, జూలై 27

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీమతి బోల్ల శ్రీదేవి, భర్త: వెంకట్ రెడ్డి, వయస్సు: 45 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: Flat No. 502, శ్రీ దుర్గా రెసిడెన్సీ, సూర్యవంశీ గార్డెన్ సిటీ, పెద్దఅంబర్‌పేట్-501 505. తమ స్వంత గ్రామమైన ఇంటి నెం. 1-16, కాగితా రామచంద్రాపురం, నడిగూడెం మండలం, నల్లగొండ జిల్లా నుండి బస్సులో ప్రయాణించునప్పుడు తన పేరునగల సర్వే నెం. 54, ప్లాట్ నెం. 86, విస్తీర్ణం: 200 చ.గ. పడమర ముఖంగల దస్తావేజు నెం. 1446/2007, తేది: 05-03-2007న నల్లగొండ జిల్లా కాపురస్తులు శ్రీ గండమళ్ల వెంకట నర్సయ్య కుమారులైన 1) గండమళ్ల రాములు, 2) గండమళ్ల చంద్రయ్యల గారిచే జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ నెం. 3814/2004, తేది: 27-12-2004 కలిగిన ఖమ్మం పట్టణ కాపురస్తులు శ్రీ బొప్పన వీరవెంకట నాగేశ్వరరావు, తండ్రి: శ్రీరామమూర్తి గారిచే రిజిస్ట్రేషన్ చేసుకోబడిన దస్తావేజు ఒరిజినల్ పోయినదని చింతించుచూ తెలియజేయుచున్నాము. కావున, ఇట్టి ఒరిజినల్ దస్తావేజు ఎవరికైననూ లభించినచో, ఈ క్రింది సంతకందారును సంప్రదించి ఇచ్చినచో తగిన పారితోషికం ఇవ్వగలమని తెలియజేయుచున్నాము.

ఇట్టి దస్తావేజును ఎవరైననూ తాకట్టు పెట్టి ఋణముగాని, ఏ విధమైన లబ్ధి పొందినగాని, ఎలాంటి దుర్వినియోగం చేసిననూ చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. **ఇట్టి ప్లాట్‌కుగల హద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 85, దక్షిణం: రణబోతు సరిత, లక్ష్మి ప్లాట్ నెం. 87, తూర్పు: ప్లాట్ నెం. 90, పడమర: 33 అడుగుల రోడ్.

Sd/- SOMA VENKAT REDDY, Advocate
H.No. 5-196/52, Suryavamshi Garden City, Laxmareddypalem, Peddamberpet, RR Dist., T.S.-501 505, **Ph: 9394565679.**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ **అజీజ్ నగర్, మొయినాబాద్ రోడ్ గేటెడ్** కమ్యూనిటీ విల్లాలో పని చేయుటకు లేడీ సెక్యూరిటీ గార్డ్స్/జెంట్స్ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: నెలకు 17,000/- ప్లస్ ESI, PF. వయస్సు: 20 నుండి 35 సంవత్సరాల లోపు. టెన్త్ పాస్, హైట్: 5.5''. సెల్: 8919606707 / 9848328701. NT-98041

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కెనరా బ్యాంక్ భారత ప్రభుత్వ రంగ సంస్థ Canara Syndicate

ప్రాంతీయ కార్యాలయం నార్త్, రికవరీ సెక్షన్, హైదరాబాద్, 1వ అంతస్తు, శాంతి థియేటర్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్-500029

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు కెనరా బ్యాంక్ శాఖల యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడినవి, దిగువ తెలిపిన విధంగా కెనరా బ్యాంక్‌కు బకాయిలు +దానిపై లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే విధంగా'' విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు), సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వేలం తేది మరియు సమయం: 28-08-2024న ఉ.11.30 నుండి మ.12.30 గం.
(అమ్మకం ముగిసే వరకు ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)
బయానాను 26-08-2024న సా.5.00 గం.లోగా డిపాజిట్ చేయవలెను

బషీర్‌బాగ్, హైదరాబాద్ బ్రాంచి: రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు మరియు చిరునామా: మెసర్స్ గ్లాడియేటర్ అడ్వెంచర్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ మహ్మద్ తాహిర్ (డైరెక్టర్), శ్రీ కొలుకొండి వెంకటేశ్ (డైరెక్టర్), శ్రీ మహ్మద్ సమి ఖాన్ (డైరెక్టర్), శ్రీమతి అనాస్ ఖాన్(డైరెక్టర్), నమోదిత కార్యాలయం: పార్క్ రాయల్ ఎన్‌క్లేవ్, 5-9-101, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.101బి, పబ్లిక్ గార్డెన్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్-500001, యూనిట్ చిరునామా: సర్వేనెం.40/ఎ2, మంతలాపూర్, తాండూర్ గ్రామం, బషీరాబాద్ మండలం, వికారాబాద్, తెలంగాణ.

1. **శ్రీ మహ్మద్ తాహిర్ (డైరెక్టర్) తండ్రి శ్రీ పటేల్ మహ్మద్ అష్టల్,** ఇం.నెం.8-13/8/ఎ/13/డి, వాడి-ఇ-ఫర్హాన్, బండ్లగూడ, హైదరాబాద్, తెలంగాణ-500005.
2. **శ్రీ కొలుకొండి వెంకటేశ్ (డైరెక్టర్), తండ్రి కొలుకొండి వీరన్న,** ఇం.నెం.ప్లాట్ నెం.106 గ్రౌండ్ ఫ్లోర్, దుర్గానగర్, కాటేదాన్, దారగ్‌నగర్ క్రాస్‌రోడ్, రాజేంద్రనగర్, కెవిరంగారెడ్డి, తెలంగాణ-500077.
3. **శ్రీ మహ్మద్ సమి ఖాన్ (డైరెక్టర్) తండ్రి మహ్మద్ అక్బర్ ఖాన్,** ఇం.నెం.19-2-21/డి/23/1/ఎ, అమ్జద్ దవ్‌లా బాగ్, చార్మినార్, హైదరాబాద్, తెలంగాణ-500053,
4. **శ్రీమతి అనిస్ ఖాన్ (డైరెక్టర్) భర్త నవాబ్ బేహ్‌బుడ్ అలీఖాన్,** ఇం.నెం.5-9-101, పార్క్ రాయల్ ఎన్‌క్లేవ్, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.101బి, పబ్లిక్ గార్డెన్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్-500001.

(సేల్ నోటీస్ తేది: 25.07.2024 ప్రకారం).

25.07.2024 నాటికి బకాయి మొత్తం: రూ.63,45,393.41 (అరవై మూడు లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల తొంభై మూడు రూపాయల నలభై ఒక్క పైసలు మాత్రమే). డిమాండ్ నోటీస్ జారీ తర్వాత చెల్లించిన మొత్తాలు తగు విధంగా లెక్కించబడినవి.

స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ

తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ జిల్లా, బషీరాబాద్ మండలం, మర్పల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల, సర్వే నెం.180/ఇ2/1/2లో ఎక.5.22 గుంటలు (26862 చ.గజాలు)లలో ఎక.2.00 గుం. (9680 చ.గజాలు) విస్తీర్ణపు మళ్లించిన వ్యవసాయేతర భూమి యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: బాల్య నాయక్ వ్యవసాయ భూమి, దక్షిణం: ఆచారి బాయి వ్యవసాయ భూమి, తూర్పు: ఆచారి బాయి వ్యవసాయ భూమి, పడమర: నీలపల్లి నుండి నవలగా రోడ్, సేల్ డీడ్ నెం.2728/2020.

రిజర్వు ధర: రూ. 60,00,000/- బయానా: రూ. 6,00,000/- బిడ్ గుణిజం: రూ. 50,000/-

రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని అధికృత అధికారి, కెనరా బ్యాంక్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించవలెను లేదా కెనరా బ్యాంక్ అకౌంట్, రీజినల్ ఆఫీస్ నార్త్, హైదరాబాద్ A/c. No. 209272434 IFSC కోడ్: CNRB0008316 కు జమ అయ్యేల RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా 26-08-2024, సా. 5.00 గం.కు లేదా ఆలోగా డిపాజిట్ చేయాలి.
బ్యాంకుకు తెలిసినంత వరకు ఎలాంటి రుణభారాలు లేవు.
ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఆస్తిని 25-08-2024న ఉ.11.00 గం. మరియు మ.3.00 గం. మధ్య తనిఖీ చేసుకోవచ్చును.
అన్ని ఇతర నియమనిబంధనల కొరకు www.canarabank.com మరియు www.bankeauctionwizard.com లో ఆన్‌లైన్‌లో చూడవచ్చును (వేలం సర్వీస్ ప్రొవైడర్: మెసర్స్ ఆంటరెస్ సిస్టమ్స్)
తదుపరి వివరాల కొరకు సంప్రదించండి: రీజినల్ ఆఫీస్ హైదరాబాద్ నార్త్: 9440492936, 7013220660.

ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఆలయ విస్తరణలో నివాస గృహాల సర్వే

కొడంగల్‌లోని కుమ్మరివాడలో సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

కొడంగల్, జూలై 27 : పట్టణంలోని మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణ సమీపంలోని కుమ్మరివాడలో రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించారు. విస్తరణకుగాను మొత్తంగా 5 ఎకరాల స్థలం కావాల్సి ఉన్నదని, ప్రస్తుతం ఆలయం చుట్టూ నివాస స్థలాలున్నట్లు తెలిపారు. ఆలయ విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోయేవారి వివరాలను సేకరిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. మొత్తంగా 86 నివాస స్థలాలను గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో నరేందర్, ఆర్ఐ రాఘవేందర్, సర్వేయర్ మురళీధర్‌చారి, రికార్డు అసిస్టెంట్ గోపాల్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962